# విశ్వాసము మరియు బాప్తిస్మము

> ''ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. ... క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను'' (రోమా 3:23–26ఎ).

రక్షణ ''విశ్వాసమువలన మాత్రమే'' అనే సిద్ధాంతాన్ని నమ్మేవారు రక్షణకు బాప్తిస్మం అవసరం లేదని చెప్పుతారు. రక్షణకు దేవునికి కావలసిందంతా విశ్వాసమేనని వాదించేవారు మనుష్యుడు చేయవలసింది యిక ఏమీ లేదని అంటారు. సిద్ధాంత ప్రకారం వారు ఈ సంగతి చెప్పినా, వారు ఎల్లప్పుడు ఆచరించేది అదే కాదు.

విశ్వాసం మీదనే రక్షణ ఆధారపడియుంటే, రక్షణకు మరి యింకేదీ అవసరమని బోధించకూడదు. బైబిలు స్టడీ, ఉపదేశాన్ని వినడం, మారుమనస్సు, ఒప్పుకోలు, ''పాపియొక్క ప్రార్థనను'' చెప్పడం, క్రీస్తును ఒకని హృదయంలోనికి రమ్మని కోరడం[1] అనేవన్నీ బయటికి నెట్టివేయబడినట్టే. ఇవన్నీ సాధారణంగా విశ్వాసంలో చేర్చబడతాయని ''విశ్వాసం మాత్రమే'' అనేవారు భావిస్తారు. అలాటప్పుడు విశ్వాసంలో బాప్తిస్మము మాత్రం ఎందుకు చేర్చకూడదు? ప్రస్తావించబడినట్టు తక్కినవాటివలె బాప్తిస్మము కూడా యోగ్యతను కలిగించే కార్యము కాదుగదా. బాప్తిస్మము పొందేవాడు చేసే చురుకైన పని ఏదీలేదు. సిలువ వేయబడడంలో ప్రభువైన యేసు ఏ పని చేయలేదు, కాని సిలువకు తన్ను మేకులతో కొట్టేవారికి తన్ను తాను లోబరచుకున్నాడు – అలాగే బాప్తిస్మము పొందేవాడు తన శరీరాన్ని నీళ్లలో ముంచి బయటికి తెచ్చునట్టు తనకు తాను అణగియుండి లోబరచుకుంటాడు. మన పాపములకొరకు ప్రభువు మరణించిన తరువాత, యితరులచే సమాధి చేయబడ్డాడు మరియు ఆత్మచే ఆయన పునరుత్థానం పొందాడు (రోమా 8:11).

## విశ్వాసంలో విధేయత చేర్చబడిందా?

''విశ్వాసము,'' ''నమ్ముట'' అనేవి *pisteuo* అనే దాని రూపాలనుండి వచ్చాయి. ''బాధ్యత గల నమ్మకం,'' ''ఆధారము,'' ''ఆశ్రయము'' అని వాటిని నిర్వచింపవచ్చు. ఒకని నమ్మికకు విధేయతయందు ప్రతిఫలించే యిష్టపూర్వకమైన ప్రత్యుత్తరం చేర్చబడింది. ఆర్. బల్ట్‌మన్ *pisteuo*కు ఈ నిర్వచనమిచ్చాడు:

... ''లోబడుటకు.'' నమ్మడమంటే లోబడడమేనని హెబ్రీ. 11 నొక్కి చెప్పుతోంది, [పాత నిబంధన]లో వలె రోమా 1:8; 1 థెస్స. 1:8లలో (రోమా 15:18; 16:19లతో పోల్చి చూడు) విశ్వసించడమంటే లోబడడమేనని పౌలు కూడా చూపాడు రోమా 1:5లో, విశ్వాసము యొక్క విధేయతను గూర్చి అతడు మాట్లాడాడు, మరియు రోమా 10:3ను; 2 కొరింథీ. 9:13తో పోల్చి చూడు.[2]

''విశ్వాసము,'' ''నమ్మిక'' అనేవి మానసిక, ఉద్వేగ సంబంధమైన ప్రత్యుత్తరాలకు మించినవైనట్టు సూచిస్తాయి. ''అవిధేయుడగుట,'' ''అవిధేయుడు,'' ''అవిధేయత'' అనేవాటికి వ్యత్యాసంగా ఉపయోగింపబడ్డాయి. ఈ మాటలు *apeithia* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడ్డాయి.[3] యోహాను 3:36 యిలా అంటుంది: ''కుమారునియందు విశ్వాసముంచువాడే [Gk.: *pisteuo*] నిత్యజీవము గలవాడు; కుమారునికి విధేయుడు కానివాడు [Gk.: *apeitheo*] జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలుచును.'' *pisteuo* (''విశ్వాసముంచు'') అనే ప్రయోగము అనుకూల వాక్యము, *apeitheo* (''లోబడకుండ'') అనే ప్రతికూల వాక్యమును ఉపయోగించడంలో ''విశ్వాసము,'' ''నమ్మిక'' అనేవి కార్యం చేయడానికి ఉపక్రమించినప్పుడు సంపూర్ణమౌతాయనడానికి స్పష్టమైన రుజువుగా ఉన్నాయి.

హెబ్రీ. 3:18, 19లో ఒక పోలిక కన్పిస్తుంది: ''తన విశ్రాంతిలో ప్రవేశింపరని ఎవరిని గూర్చి ప్రమాణము చేసెను? అవిధేయులైనవారిని గూర్చియే గదా [Gk.: *apeitheo*] కాగా అవిశ్వాసము చేతనే [Gk.: *apisteo*]వారు ప్రవేశింపలేక పోయిరని గ్రహించుచున్నాము.'' ఇశ్రాయేలీయులు కనానును జయించడానికి వెళ్లడంలో దేవునికి అవిధేయులైయున్నట్టు ఈ లేఖనం సూచిస్తుంది. ''విశ్వాసము లేని దుష్ట హృదయము'' క్రైస్తవులు కలిగియుండకుండునట్లు (హెబ్రీ. 3:12–15) ఇశ్రాయేలీయులు ఉదాహరణగా ఉపయోగించబడ్డారు (హెబ్రీ. 3:9–11, 16–19). ''వినినవారితో విశ్వాసము గలవారై కలిసియుండలేదు'' గనుక ఇశ్రాయేలీయులకు యివ్వబడిన సందేశం నిష్ప్రయోజనమయ్యింది [Gk.: *pistis*] (హెబ్రీ. 4:2). విధేయతలను తెచ్చే విశ్వాసం వారికి లేదు గనుక వారు దేవుని బహుమానాన్ని పొందలేకపోయారు. ''అవిధేయతవలన [Gk.: *apeithia*]'' వారు దేవుని విశ్రాంతిలో ప్రవేశింప లేకపోయిరని హెబ్రీ. 4:6 చెప్పుతోంది. ''కాబట్టి అవిధేయత [Gk.: *apeithia*] వలన వారు పడిపోయినట్లుగా'' క్రైస్తవులు పడిపోకూడదనిహెబ్రీ లేఖకుడు విన్నవించుకున్నాడు (హెబ్రీ. 4:11). *Apeithia* ఏ రూపాలను ''అవిధేయత'' అనేదానికి బదులు ''అవిశ్వాసము'' అని హెబ్రీ. 4:6, 11లోను, మరియు ''విశ్వసింపనివారు'' అని యోహాను 3:36లోను KJV సబబు కానట్టు తర్జుమా చేస్తుంది.

విధేయత లేకుండ విశ్వాసం అసంపూర్ణమైనదని ఈ లేఖన భాగాలు స్పష్టంగా చూపుతున్నాయి. విధేయులు కానివారే విశ్వసింపనివారు, విశ్వాసం గలవారైతే విధేయులయ్యారు. విధేయతకు పురికొల్పే విశ్వాసమే ప్రశంసను పొందుతుంది.

## రక్షణ విశ్వాసమువలననేనా?

రక్షణ సత్ క్రియలమీద ఆధారపడియుందనే సిద్ధాంతాన్ని ఎదుర్కొనడానికి ''విశ్వాసము మాత్రమే'' అనే సిద్ధాంతాన్ని మార్టిన్ లూథర్ రూపొందించియుంటాడు. రోమా 3:28 యొక్క

తన తర్జుమాలో ''విశ్వాసము'' తరువాత ''ఒక్కటే'' అనే పదాన్ని అతడు ప్రక్షిప్తం చేశాడు. ప్రొటెస్టాంట్ సంఘాలు దాదాపు అన్నింటికి యిది పునాది సిద్ధాంతంగా మారిపోయింది. *The Book of Discipline* అనే మతశాఖ యొక్క సిద్ధాంత పుస్తకం యిలా అంటుంది: ''అందువలన, మనము విశ్వాసమువలన మాత్రమే నీతిమంతులమని తీర్చబడ్డామనే సిద్ధాంతం అతి మిక్కిలి ఆరోగ్యకరమై, బహు సంపూర్ణమైన ఆదరణ కలిగించునదై ఉంది.''[4]

బైబిలైతే ''క్రియలు మాత్రమే'' నని గాని ''విశ్వాసము మాత్రమే'' నని గాని కాక, ''ప్రేమవలన కార్య సాధకమగు విశ్వాసమే'' నని బోధిస్తుంది (గలతీ. 5:6). హెబ్రీ. 11:6లో ఈ సత్యం తెలుపబడింది: ''విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని వద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా.''[5] దేవుడున్నాడని మనం నమ్మడమే కాదు, ఆయనను ఆనందింపజేయడానికిగాను ''ఆయనను వెదకాలి.'' ''వెదకడమనేది'' మానవ ప్రయాస.

వణకునంతగా దయ్యాలు భయపడతాయని యాకోబు అన్నాడు (యాకోబు 2:19). ''అలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును'' అని అతడన్నాడు (యాకోబు 2:17; 20, 26 వచనాలను కూడ చూడు). దేవుని యెదుట నీతిమంతులుగా తీర్చబడడమనేది విశ్వాసమ ద్వారా మాత్రమే జరుగదు: ''మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రము కాక క్రియల మూలముననను నీతిమంతుడని యెంచబడును'' (యాకోబు 2:24).

ప్రభువైన యేసునందు నమ్మికయుంచడమనేది ప్రాముఖ్యం. ఎందుకంటే ఆయనకు విధేయత ఆయనయందలి విశ్వాసం ద్వారానే కలుగుతుంది (యోహాను 3:36). ఒక వ్యక్తి దూర దేశముననున్న తన స్నేహితుని దర్శింప వెళ్లి అక్కడ రోగియైయ్యాడని అనుకుందాం. అతడు ఏ వైద్యునియందు నమ్మిక ఉంచాలో ఎరుగనందున అతడు వైద్యుని వద్దకు వెళ్ల నిరాకరించాడు. అతని స్నేహితుడు ఒక వైద్యుని సిఫారసు చేశాడు. కడకు అతడు ఆ వైద్యుని వద్దకు వెళ్లి, నియమించిన మందులను సంతోషంగా వేసికొన్నాడు – ఎందుకంటే అతడు ఆ వైద్యునియందు నమ్మికయుంచాడు. ప్రభువైన యేసునందు నమ్మికయుంచే వారి విషయంలో కూడా అదే సత్యం. ఆయనయందు విశ్వాసముంచినవారు ఆయనకు లోబడతారు (మత్తయి 7:24–27) ఆలాగున వారు నిత్య రక్షణను పొందుతారు (హెబ్రీ. 5:9).

## రక్షణ క్రియలవలననా?

''విశ్వాసము,'' ''క్రియలు'' అనే ఉపదేశ విషయంలో పౌలు యాకోబు అనేవారు సంఘర్షణలో పడ్డారని కొందరు తీర్మానించారు (రోమా 3:28; యాకోబు 2:24). పౌలు, యాకోబు అనేవారు ఒకే రకమైన క్రియలను గూర్చి వ్రాస్తున్నట్టయితే, తీవ్రమైన వైరుధ్యాన్ని మనం చూచేవారమే. అయితే, నీతిమంతులుగా తీర్చబడడానికి ప్రభువైన యేసు చేసిన దానిమీద ఆధారపడిన విశ్వాస క్రియలను గూర్చి యాకోబు వ్రాస్తుండగా, నీతిమంతులుగా తీర్చబడడానికి స్వయంగా సాధించిన నీతి క్రియలను గూర్చి పౌలు వ్రాసాడు.

ఈ రెండు రకాలైన క్రియలను గూర్చిన మంచి ఉదాహరణ యెరికో గోడలు కూల్చబడడంలో కన్పిస్తుంది. గోడలు కూలిపోయేలా చేసింది ఏది? దేవుని క్రియ, దేవుని క్రియ మాత్రమే.

ఇశ్రాయేలీయులు ప్రదక్షిణం చేయడంవలన గాని, వారి కేకలవలన గాని యెరికో గోడలను కూల్చగలిగేవారు కారు. ఇశ్రాయేలీయుల కర్మానుసారము యెరికో గోడలు కూల్చబడాలంటే, గోడలను కూల్చే ఆయుధాలను ఉపయోగించియుండేవారే. అలా చేసి ఆ గోడలను వారు కూల్చలేదు. ''అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు'' (ఎఫెసీ. 2:9) అని పౌలు వ్రాసినప్పుడు అతడు ఈలాటి క్రియలను ఉద్దేశించాడు.

''విశ్వాసమునుబట్టి యేడు దినములవరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను'' (హెబ్రీ. 11:30). ఇశ్రాయేలీయుల యొక్క చర్య, వారి విశ్వాసము మీద ఆధారపడినదై, యాకోబు చర్చించిన క్రియలకు ఉదాహరణగా నిలిచింది. వారు ఏమి చేయగలరో అనేదానిమీద కాదు, ఏమి జరిగించడానికి దేవుడు వాగ్దానం చేశాడో దానిమీద ఆధారపడిన వారి చర్య విశ్వాసానికి ప్రత్యుత్తరమై ఉంది.

ఆశీర్వాదములను ఉత్పన్నం చేసే క్రియల జాబితాలో బాప్తిస్మాన్ని చేర్చలేము. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలువలె, పాపమును తీసివేయగల సామర్థ్యం బాప్తిస్మానికి దానియందే స్వత సిద్ధంగా లేదు. బాప్తిస్మము స్వయం – సాధనకు సంబంధించిన క్రియ అయినట్టయితే, రక్షణతోగాని పాపక్షమాపణతో గాని దానికి ఎట్టి సంబంధము ఉండియుండెడిది కాదు. పాపమును తీసివేయగల శక్తి నీటిలోగాని, బాప్తిస్మమిచ్చే కార్యంలోగాని, బాప్తిస్మం పొందేవాని అణకువలోగాని లేదు. ప్రభువైన యేసు రక్తమునకే శక్తి ఉంది (మత్తయి 26:28; హెబ్రీ. 9:22). యెరికో గోడల విషయంలో ఇశ్రాయేలీయుల చర్య ఎట్టిదో, బాప్తిస్మానిది కూడా అట్టిదే. క్రియలలోగాని, కార్యములలోగాని దానికి సంబంధించిన దేనియందును కోరిన ఆశీర్వాదములు ఉత్పన్నం కావు.

తన వాగ్దానమునందుగల వారి విశ్వాసము తాను నియమించిన ఉపదేశానికి ప్రత్యుత్తరం యిచ్చుటకు వారిని నడిపించేంతవరకు దేవుడు ఇశ్రాయేలీయులను ఆశీర్వదించలేదు. తాను ప్రతిఫలమిచ్చే విశ్వాసానికి ఉదాహరణగా దేవుడు దీనిని యిచ్చాడు (హెబ్రీ. 11:30).

బాప్తిస్మమనే కార్యము దీనికి సమతుల్యంగా ఉంది. పౌలు యిలా వ్రాశాడు: ''మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి'' (కొలస్సీ. 2:12). అదే విధంగా, జనుల యొక్క విశ్వాసము, ఆయన చిత్తానికి విధేయతతో కూడిన ప్రత్యుత్తరాన్ని బట్టి గోడలను కూల్చడంచేత దేవుడు ఇశ్రాయేలీయులకు ప్రత్యుత్తరమిచ్చాడు. ప్రదక్షిణము చేసి, కేకలు వేసి, కొమ్ములను ఊదగా (యెహోషువ 6:1–20), దేవుడు వారికి ప్రతిఫలమిచ్చినట్టే, బాప్తిస్మమందు మనము క్రీస్తుతో కూడ పాతిపెట్టబడినప్పుడు, మన పాపములను తీసివేయుటకు దేవుని కార్యమందలి మన విశ్వాసాన్నిబట్టి దేవుడు మన పాపాలను క్షమిస్తాడు (మార్కు 16:16; అపో. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13).

ఇశ్రాయేలీయుల చర్యలలో ప్రతిఫలాన్ని ఉత్పన్నం చేసే స్వత సిద్ధమైన శక్తి ఏదియు లేదు. అలాగే, మనం బాప్తిస్మం పొందడంలో మనలను రక్షించే స్వత సిద్ధమైన శక్తి ఏదీ లేదు. వారు చేసిన ఏ క్రియద్వారా వారి దీవెన సాధింపబడలేదు. అలాగే మనం చేసిన దేనిని బట్టియు మనకు దీవెన రాలేదు. ఏదియెలాగున్నా, దేవుడు వాగ్దానం చేసిన దానియందలి వారి విశ్వాసము విధేయతయందు వ్యక్తపరచబడేవరకు ఇశ్రాయేలీయులకు ఎలా ప్రతిఫలము యివ్వబడలేదో; అలాగే దేవుడు వాగ్దానం చేసిన దానియందలి మన విశ్వాసము బాప్తిస్మమందు వ్యక్తపరచబడేవరకు మనము

కూడా ప్రతిఫలము పొందము. మన క్రియలవలన మనం రక్షింపబడలేదు. మనం చేయగలిగింది ఏదియు రక్షణను సంపాదించలేదు. అది క్రీస్తు ప్రభువు స్వయంగా తన సిలువ మరణమందు సాధించాడు. సిలువపై ఆయన యాగముచే ఉత్పన్నమయిన క్షమాపణ పొందడానికిగాను విశ్వాసంచే బుద్ధిపొందిన కార్యం జరిగించాం. అలా మనం రక్షింపబడ్డాం.

బాప్తిస్మమనేది మనం చేసే నీతి క్రియ కాదు. మనలను మనమే ముంచుకొనడానికి బదులు, నీటిలో మనకు బాప్తిస్మమిచ్చే మరో వ్యక్తికి మనలను మనం అప్పగించుకుంటాం. ఏ రూపంలో ఆలోచించినా, బాప్తిస్మమనేది పొందేవారు చేసే క్రియ కాదు; కాని అది మనకు చేయబడిన పనియై ఉంటుంది. బాప్తిస్మమందు మన పాపములను తీసివేయుటకు దేవుడు క్రియ చేస్తాడని మనం నమ్ముతాం గనుక బాప్తిస్మానికి మనం లోబరచుకుంటాం (కొలస్సీ. 2:12, 13). అంతేగాని, మన పాపములను క్షమించడానికి బాప్తిస్మమందు స్వత సిద్ధమైన శక్తి ఉన్నందున మాత్రం కాదు. పందొమ్మిదవ శతాబ్దంలో, పునరుద్ధరణ ఉద్యమానికి నాయకులలో ఒకడైన అలెగ్జాండర్ కాంప్‌బెల్ యిలా వ్రాశాడు,

> చనిపోయిన మనుష్యులు తమ్మును తాము పాతిపెట్టుకొనలేరు సరిగదా తమ్మును తాము లేపుకొనలేరు కూడా. బాప్తిస్మమందు మన సమ్మతిని యివ్వడమందు తప్ప ప్రతి విషయములో మనం అణగియే ఉంటాం. మరియొకనిచే మనం పాతిపెట్టబడి లేపబడతాం. అందువలన, ఏ విధంగా చూచినా బాప్తిస్మము సత్ క్రియగా పిలువబడనేరదు. మన ఆత్మ సంబంధమైన బాంధవ్యం మీద బాప్తిస్మానికి ఉండే ప్రభావమేదైనా ఉంటే, మన స్వంత కార్యంలో ఏదో యోగ్యత ఉందని కాదు; సేకరించే హేతువు కాదు, కాని ''క్రీస్తును ధరించుకొనడానికి'' సాధనమును, సమ్మతించే హేతువుగాను (ఉంటుంది). హృదయంలోను, సాంప్రదాయంగాను ఆయనతో ఏకమై, ఆయనతో నిబంధనలో ప్రవేశించి, ఆయన మరణము, సమాధి, పునరుత్థానాలలో ఆయనతో ఐక్యము గలవారమై ఉంటాం. అందువలన అపొస్తలుడు ఇలా అన్నాడు, ''క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందారు'' – ''క్రీస్తును ధరించుకున్నారు.''[6]

## విశ్వాసము బాప్తిస్మముతో చేర్చబడిందా?

రక్షణ విశ్వాసం మీద ఆధారపడియున్నందున, విశ్వాసంనుండి బాప్తిస్మాన్ని వేరుచేయ గలిగినట్టయితే, రక్షణకు బాప్తిస్మం అక్కరలేదన్న మాటే. అయితే, విడదీయబడని రూపంలో బైబిలు విశ్వాసాన్ని, బాప్తిస్మాన్ని జతచేసింది (మార్కు 16:16; అపొ. 8:12, 13; 18:8; గలతీ. 3:26, 27; కొలస్సీ. 2:12). ఈ విషయంలో New Jerusalem Bibleనందున్న ప్రతిపాదన సరిగా ఉంది:

> బాప్తిస్మం విశ్వాసంతో విభేదించలేదు కాని దానితో కలిసి ఉంటుంది, అలంకార రూపములో బాప్తిస్మం అనే చర్య ద్వారా బహిరంగంగా వ్యక్తపరచుకొంటుంది. ఈ కారణాన్నిబట్టే బాప్తిస్మానికి మరియు విశ్వాసానికి ఒకే ఫలితాలను ఆరోపించడమైయింది (రోమా 6:3–9 మరియు గలతీ. 2:16–20).[7]

రోమా 6పై వ్యాఖ్యానిస్తూ డగ్లస్ మూ యిలా వ్రాశాడు: ''విశ్వాసము బాప్తిస్మంవైపు నడిపిస్తుందని ఎల్లప్పుడు ఎలా తలంచబడిందో, అలాగే బాప్తిస్మం తన చెలామణి కొరకు ఎల్లప్పుడు విశ్వాసాన్ని తలుస్తుంది. అప్పుడు 3–4 వచనాల్లో, మార్పు పొందేలా ఆరంభించు అనుభవమంతటికి బాప్తిస్మం నిలిచియుంటుందని మనం ఊహించవచ్చు – విశ్వాసాన్ని, ఆత్మ యొక్క వరాన్ని ముందుగా ఊహించుకొంటూ.''[8]

అదే విధంగా, దేవుని ఆశీర్వాదములు విశ్వాసంనుండి ఫలిస్తాయని చెప్పబడ్డాయి – అయితే సరియైన కార్యం జరిగిన మీదటనే. హేబెలు సరియైన అర్పణను చెల్లించాడు, నోవహు ఓడ నిర్మించాడు, అబ్రాహాము దేవునికి లోబడ్డాడు, ఇశ్రాయేలీయులు యెరికో చుట్టు ప్రదక్షిణం చేశారు (హెబ్రీ. 11:4–8, 30). అలాగే రక్షణ విశ్వాసానికి ఆరోపింపబడింది – అయితే బాప్తిస్మం తరువాతనే (మార్కు 16:16; 1 పేతురు 3:21). కార్యము జరిగించమని దేవుడు చెప్పినప్పుడు, దేవుని వాక్యమందలి విశ్వాసంతో, లోబడుటలో తప్పిపోయినప్పుడు, బైబిల్లో ఎవనికి ఎన్నడు దీవెనలు యిచ్చినట్టు లేదు. దేవుడు ఒక కార్యము చేయనాజ్ఞాపించినప్పుడు, వాగ్దానం చేసిన ఆయన దీవెన యివ్వకముందు, ఆ కార్యాన్ని జరిగించేలా నడిపించే విశ్వాసాన్ని ఆయన ఎల్లవేళలా కోరాడు. పాపక్షమాపణను గూర్చిన దేవుని వాగ్దానమునందు విశ్వాసముంచి, ఒకడు బాప్తిస్మం పొందడమే పద్ధతి; బైబిలు విశ్వాసానికి యిది మినహాయింపు కాదు.

## సంగ్రహము

తన చిత్తానికి ప్రత్యుత్తరమిచ్చేలా ఆయనయందుంచిన నమ్మకమే దేవుడు ప్రతిఫలమిచ్చు విశ్వాసమనవచ్చు. ఒకడు బాప్తిస్మము పొందునప్పుడు దేవుని క్రియయందు ఉంచు విశ్వాసమే పాపక్షమాపణగా అతనికి ఫలమియ్యబడుతుంది. విశ్వాసం లేకుండ మానవుడు చేసే ఏ కార్యమును దేవునికి అంగీకారమైయుండదు (హెబ్రీ. 11:6); అందును బట్టి, విశ్వాసంచే వెంటాడబడినప్పుడే దేవుని యెదుట బాప్తిస్మము చెల్లునదై ఉంటుంది.

యేసు మన పాపముల నిమిత్తము మృతి పొందాడన్న సువార్తను నమ్మినట్లయితే (1 కొరింథీ. 15:1–3) మనం బాప్తిస్మము పొందినప్పుడు మనం రక్షింపబడతాం (మార్కు 16:15, 16). ''నమ్మి బాప్తిస్మము పొందినవాడు'' అనే ప్రయోగాన్ని తర్జుమాదారులైన రాబర్ట్ బ్రాచర్ మరియు యూగెన్ నీడా యిలా వ్రాశారు, ''ఉభయ అసమాపక క్రియలను పాలించే ఏక నిశ్చయమైన ఆర్టికల్, రక్షింపబడే వ్యక్తిని వర్ణించడానికిగాను రెండు క్రియలను ఏకం చేస్తుంది, 'బాప్తిస్మము పొందే విశ్వాసి' అని ఆ పద ప్రయోగాన్ని తర్జుమా చేయవచ్చు.'' [9] ''రక్షింపబడే'' వ్యక్తి యితడే.

విశ్వాసము లేని బాప్తిస్మము చెల్లదు సరిగదా, దేవుని చిత్త ప్రకారము వ్యక్తపరచబడకుంటే విశ్వాసం కూడా చెల్లదు. బాప్తిస్మం పొందడంవలన ప్రభువైన యేసు సమాధి చేయబడి పునరుత్థానుడైనట్లు మనం వ్యక్తపరుస్తాం. ఆయనతో మనం చేరడానికిగాను సమాధి పునరుత్థానమనే అదే కార్యానికి మనం లోబరచుకొంటున్నాం గనుక. మరియు ఆయనతో నిరంతరం ఏకమై ఉండడానికి ఈ కార్యాన్ని చేస్తాం. ఆయన రక్తమందు, సమాధి పునరుత్థానాలయందు మనకు విశ్వాసమున్నప్పుడు, బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడునట్లు వ్యక్తం చేయవలసి ఉంటాం.

సూచనలు

[1]''పాపి యొక్క ప్రార్థన'' మాటి మాటికి వల్లించడం లేఖనానుసారమైన బోధ కాకపోగా, రక్షణ ''విశ్వాసము వలననే'' యని చెప్పేవారిచే అది ఉపదేశింపబడుతుంది. ఒక ప్రార్థనను వల్లించడం – క్రైస్తవేతరుని దేవుని కృపలోనికి తీసికొనిరాదు. అననీయ వచ్చి తన పాపములను ''కడిగివేసికొనుమని'' చెప్పక ముందు కొన్ని రోజులుగా పౌలు ప్రార్థిస్తునే ఉన్నాడు (అపొ. 9:10, 11; 22:16). [2]R. Bultmann, " *pisteuo*," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel and Gerhard Friedrich, trans. and abr. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 854. [3]*Apeithia* అనేది ''అవిధేయత'' యని ఆరుసార్లు తర్జుమా చేయబడింది; *apeitheo* ''నమ్మనివాడు'' ఒక సారి తర్జుమా చేయబడింది (నా బైబిల్లో మధ్య గమనికలో), ''అవిధేయుడు(లు)'' అని పది సార్లు, ''లోబడలేదు'' అని మూడు సార్లు తర్జుమా చేయబడింది. *Apeithes* ''అవిధేయుడు(లు)'' అని ఆరు సార్లు తర్జుమా చేయబడింది. ఈ పదాలను New American Standard Bible ''లోబడకుండు'' అని దృఢంగా తర్జుమా చేసినట్టు గాక, King James Version ''నమ్మకయుండు'' లేక ''అపనమ్మిక లేక అవిశ్వాసము'' అని ఎక్కువ సార్లు తర్జుమా చేసింది. [4]*The Book of Discipline of the United Methodist Church* (Nashville: United Methodist Publishing House, 1976), 57. [5]నమ్మడానికి వచ్చినవారందరు దేవుని కుమారులు కారు, కాని ''దేవుని పిల్లలగుటకు (వారికి) అధికారము అనుగ్రహించెను'' (యోహాను 1:12). యోహాను 12:42 యిలా అంటుంది: ''అయినను అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని, సమాజములోనుండి వెలివేయబడుదుమేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు.'' ఈ అధికారము నమ్మినా, ప్రభువైన క్రీస్తు మాత్రం వారిని తన తండ్రియెదుట ఎరుగనననును, ఎందుకంటె వారాయనను ప్రభువుగా ఒప్పుకొన సిద్ధపడలేదు (మత్తయి 10:33; రోమా 10:9, 10). [6]Alexander Campbell, *Christian Baptism With Its Antecedents and Consequents* (Nashville: McQuiddy Printing Co., 1913), 205. [7]Henry Wansbrough, gen. ed., The New Jerusalem Bible (New York: Doubleday, 1985), 1875, n6a. [8]Douglas J. Moo, *The Epistle to the Romans*, The New International Commentary on the New Testament, gen. eds. Ned B. Stonehouse, F. F. Bruce, and Gordon D. Fee (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1996), 366. [9]Robert G. Bratcher and Eugene A. Nida, *A Translator's Handbook on the Gospel of Mark*, (New York: United Bible Societies, 1961), 511.

## విశ్వాసము మరియు దేవుని కృప యొక్క దీవెన

రక్షించే దేవుని కృపలోనికి ప్రవేశము విశ్వాసం ద్వారా వస్తుంది: ''కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయపడు చున్నాము'' (రోమా 5:1, 2), విశ్వాసం మీద ఆధారపడి, షరతుల ప్రకారం కృపలో ప్రవేశించడం జరుగుతుంది, మరియు విశ్వాసము ద్వారా సంపూర్తి చేయబడుతుంది (యాకోబు 2:22).

కృప క్రీస్తులో ఉంది (2 తిమోతి 2:1), బాప్తిస్మం ద్వారా ఆయనలో ప్రవేశిస్తాం (రోమా 6:3). మనం బాప్తిస్మం పొందినప్పుడు – కృప ఎక్కడుందో – ఆ క్రీస్తులోనికి అంటే కృపలోనికి విశ్వాసం ద్వారా మనం ప్రవేశిస్తాం. బాప్తిస్మం పొందిన సమయమే క్రీస్తులోనికి ప్రవేశించిన సమయమైనందున, మన రక్షణను తెచ్చే దేవుని కృపలోనికి మనం ప్రవేశించే గడియ కూడా అదే అయ్యుండాలి (ఎఫెసీ. 2:8).

## విశ్వాసము, నీతిమంతులుగా తీర్చబడుట మరియు నిత్యజీవములను దీవెనలు

నీతిమంతులగా తీర్చబడడం (దేవుని దృష్టిలో సరిగానుండునట్లు చేయబడు) మరియు నిత్యజీవము బాప్తిస్మానికి గాక, విశ్వాసానికి – సరిగా ఆరోపింపబడ్డాయి. దానికి భిన్నంగా, రక్షణ, క్షమాపణ అనే రెండును బాప్తిస్మంతో కలిసియున్నాయి. ''తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిలువ బెట్టుటకు'' ప్రభువైన యేసు మరణించాడని ''ఈ సువార్తవలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండిన యెడల ఇది మీకు కలుగును'' అని పౌలు కొలొస్సయులకు వ్రాశాడు (కొలస్సీ. 1:22బి, 23ఎ). బాప్తిస్మమనేది ఒకసారి సంభవమే, కాని నిత్యజీవాన్ని పొందడానికి గాను విశ్వాసమనేది నిరంతర కార్యమైయుంది.

నమ్ముటద్వారా నిత్యజీవం వస్తుందని బోధించే లేఖన భాగాలు ఒకసారి విశ్వాసం అనే విషయాన్ని బోధించవు. ''విశ్వాసముంచు'' అనే పదం (యోహాను 3:16, 36) గ్రీకులో వర్తమాన అసమాపక క్రియయై ఉంది; కాలంలో ఒక బిందువు వద్ద జరిగే ఏక కార్యము గాక ముందుకు సాగే కార్యాన్ని సూచిస్తుంది.[1]

ప్రభువైన యేసునందు నిరంతరం విశ్వాసంగలవారికే నిత్యజీవమని యోహాను 3:16 బోధిస్తుంది. అంతేగాని కాలంలో ఒక పాయింటు వద్ద నమ్మినవారికి కాదు. నీతిమంతులుగా తీర్చబడడం విషయంలో కూడా అదే సత్యం: అది విశ్వాసం కొనసాగించడానికి ప్రతిఫలంగా వస్తుంది. మరోవైపు, రక్షణ మరియు పాపక్షమాపణతో కూడిన క్రొత్త జన్మ ఒకసారి జరిగే సంఘటనయే. యేసు యొక్క క్షమించే రక్తమందు ఒక వ్యక్తికున్న విశ్వాసం బాప్తిస్మం పొందేలా అతనికి బుద్ధిపుట్టించినప్పుడు అది సంభవిస్తుంది (యోహాను 3:5; రోమా 3:25; కొలస్సీ. 2:12, 13). నూతన జీవాన్ని ఆరంభించే నూతన జన్మ బాప్తిస్మం (రోమా 6:4), నిత్యజీవం పొందడానికి గాను విశ్వాసంతో కొనసాగాలి.

సూచనలు

[1]వర్తమాన అసమాపక క్రియ ‘‘ద్యోతమాన కార్యం’’ (C. F. D. Moule, *An Idiom Book of New Testament Greek*, 2d ed. [New York: Cambridge University Press, 1959], 99), మరియు అది, వర్తమాన అసమాపక క్రియవంటిది, ‘‘కాలములేనిది మరియు నిలుచునది’’ (A. T. Robertson, *A Grammar of the Greek New Testament,* 4th ed. [Nashville: Broadman Press, 1923], 891).